# రెవెన్యూ ,అటవీ శాఖల సమీక్షా సమావేశంలో పాల్గొన్న సబ్ కలెక్టర్

**సత్తుపల్లి మార్చి25 (ప్రజాజ్యోతి)** కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఎఎస్ బుధవారం రోజు అటవీ, రెవెన్యూ శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ ప్రాంతాల్లో పెండింగ్ లో ఉన్న భూవివాదాలపై సవివరంగా చర్చలు జరిపి, ప్రతి కేసు యొక్క స్వభావం, చరిత్ర, ప్రస్తుత స్థితి మరియు ఎదురవుతున్న సమస్యలను లోతుగా పరిశీలించారు. అదేవిధంగా, ఆయా వివాదాల పరిష్కారానికి తీసుకోవాల్సిన తక్షణ మరియు దీర్ఘకాలిక చర్యలపై కూడా విస్తృతంగా సమీక్షించారు.సమస్యలను వేగవంతంగా మరియు సమర్థవంతంగా పరిష్కరించాలంటే అటవీ మరియు రెవెన్యూ శాఖల మధ్య సమన్వయం, సమాచార వినిమయం మరియు పరస్పర సహకారం

మిగతా 2 లో...





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 26 | మార్చి | 2026 | పేజీలు : 5



# జిల్లా గ్రంథాలయం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి
- నూతన భవనం, ప్రహరీగోడ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి
- ఖమ్మం నగరం బస్ డిపో రోడ్ లోని డిస్ట్రిక్ లైబ్రరీ లో జరుగుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా గ్రంథాలయంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని,పాఠకులకు,విద్యార్థులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని

మిగతా 2 లో...



# రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు

- సాగు లాభసాటి చేసేందుకు సహకార సంఘాలు కృషి
- పాల ఉత్పత్తి, చేపల పెంపకం వంటి వ్యవసాయ అనుబంధ రంగాలు ప్రోత్సహించాలి
- జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.బుధవారం నిర్వహించిన జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 128వ మహాజన సభ సమావేశంలో పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.పిఐసి అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా అందించే వివిధ రకాల రుణాలను వినియోగిస్తూ రైతులు ఎలా ఆర్థికంగా మంచి స్థితికి చేరుకోవచ్చు అనే అంశంపై అవగాహన కల్పించడం కీలకమని తెలిపారు.సాగు యాంత్రీకరణకు రుణాల పంపిణీ పెంచాలని,దీనివల్ల అధిక సంఖ్యలో పంట పండి రైతులకు లాభం చేకూరుతుందని కలెక్టర్ అన్నారు. రైతులకు వ్యవసాయంతో పాటు పాడి పశువుల పెంపకం, చేపల పెంపకం వంటి వివిధ వ్యవసాయ అనుబంధ రంగాల ద్వారా ఆదాయం సంపాదించుకోవడంపై సహకార సంఘాలు

మిగతా 2 లో...

# రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్సలు

- ఇద్దరు మహిళలకు పునర్జన్మ
- స్థానిక రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.
- అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఇద్దరు మహిళలకు అరుదైన శస్త్రచికిత్సలు నిర్వహించి, ప్రాణాలను కాపాడిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ కొమ్మిన స్వర్ణకుమారి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా చింతకాని మండలం చిన్నమండ గ్రామానికి చెందిన ఆర్ ఎంపీ డాక్టర్ పుల్లయ్య భార్య బండి పుష్పలత గత కొంతకాలంగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతున్నారు.చాలా హాస్పిటల్లో చూపించుకున్నా ఉపశమనం లభించకపోవడంతో,రాజకుమారి హాస్పిటల్ ను ఆశ్రయించారు. డాక్టర్ స్వర్ణ కుమారి సకాలంలో స్పందించి, కొన్ని అధునాతన స్కానింగ్ లు, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో ఆమె గర్భసంచిలో, పొట్ట భాగంలో పెద్ద పరిమాణంలో గడ్డలు ఉన్నట్లు నిర్ధారణ అయింది.సమయం వృధా చేయకుండా, డాక్టర్ స్వర్ణకుమారి బృందం

మిగతా 2 లో...



# విద్యార్థికి వైద్యానికి ఉపాధ్యాయుల చేయూత



**సత్తుపల్లి మార్చి 25(ప్రజా జ్యోతి)** బ్రెయిన్ ఫీవర్ కారణంగా కోమాలో ఉండి,చికిత్స పొందుతున్న సత్తుపల్లి మండల పరిధిలోనీ కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గంప సాయి శ్రావణ్ కుమార్

మిగతా 2 లో...

## రైతుల ఆదాయం పెంచడం లక్ష్యంగా చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

ప్రోత్సహించాలని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో రైతులకు సంబంధించి వివరాల నమోదులో పొరపాట్లు జరగడం వల్ల రైతులకు నష్టం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ తెలిపారు. సహకార సంఘాలలో రైతుల వివరాలు నమోదు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.రైతుల వివరాల నమోదులో జరిగిన పొరపాట్లను 15రోజులలో సవరించాలని లేని పక్షంలో చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులకు మంజూరు చేసిన రుణాల రికవరీ పై వ్యవసాయ సహకార సంఘాలు దృష్టి సారించాలని, రైతులు స్వచ్ఛందంగా రుణాల చెల్లింపులు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు ఉత్పత్తులు తయారు చేసే స్థాయికి చేరుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. రైతులు బలోపేతం కావడం వల్ల మన సహకార సంఘాలు బలోపేతం అవుతాయని, లాభసాటిగా వ్యవసాయం మారుతుందని అన్నారు.అంతకుముందు కలెక్టర్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డిసెంబర్, 2025క్వార్టర్ అంతానికి సాధించిన ప్రగతి, వివిధ అంశాలలో బ్యాంక్ పురోగతి పై అధికారులతో సమీక్షించారు. పిఏసిఎస్ ల బలోపేతం, రైతుల సంక్షేమం దిశగా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం ఎల్. సుజిత్ కుమార్, టీఎస్ సిఏబి డిజిఎం కె. రవికాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి జి.గంగాధర్, ఖమ్మం డిసిసిబి సిఇఓ వెంకట ఆదిత్య, భద్రాద్రి కొత్తగూడెం డిసిసిబి సిఇఓ శ్రీనివాస్, పిఏసీఎస్ అధ్యక్షులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థికి వైద్యానికి ఉపాధ్యాయుల చేయూత

(మొదటి పేజీ తరువాయి...)

ఇటీవల అస్వస్థతకు గురి కావడంతో, వైద్య పరీక్షల్లో బ్రెయిన్ ఫీవర్ అని తెలిసింది. ప్రస్తుతం ఖమ్మంలోని మమత ఆసుపత్రిలో కోమాలో ఉండి చికిత్స పొందుతున్నాడు. విద్యార్థి ఆర్థిక పరిస్థితి గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు తమవంతుగా రూ. 15,000 రూపాయలు సాయి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి అయిన నక్కా రాజేశ్వరరావు తెలిపారు. తాపీ పని చేసుకునే తండ్రి సతీష్ ఖరీదైన వైద్యం చేయించలేని దీన స్థితిలో ఉన్నాడని,తెలిసి చలించిపోయిన ఉపాధ్యాయులు వెంటేనే ఈ ఆర్థిక సహాయాన్ని చేయుట జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ, రమా కుమారి, సుదర్శనమ్మ, రమాదేవి, థెరిస్సా, మురళీ, జహీర్ పాషా, మాధవరావు, సుజాత,భాషావలి,రమేష్, చెన్నకేశవరెడ్డి, నూర్జహాన్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ,అటవీ శాఖల సమీక్షా సమావేశంలో పాల్గొన్న సబ్ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి...)

అత్యంత అవసరమని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఎఎస్ సబ్ కలెక్టర్ సూచించారు. ప్రతి కేసును విధి విధానాల ప్రకారం పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి, నిర్దిష్ట కాలపట్టికలో పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. అదనంగా, సంబంధిత భూ రికార్డులు, మ్యాపులు మరియు ఇతర పత్రాలను సమగ్రంగా సేకరించి, సక్రమంగా నిర్వహించడం ద్వారా వివాదాలపరిష్కారంలోస్పష్టతతీసుకురావాలని తెలిపారు. పరిష్కారం వరకు ప్రతి కేసుపై నిరంతర అనుసరణ (ఫాలోఅప్) నిర్వహిస్తూ, పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ దిశానిర్దేశం చేశారు.

## ఆలయ పునః ప్రతిష్ట లో పాల్గొన్న మట్టా



**సత్తుపల్లి మార్చి25(ప్రజాజ్యోతి)** పట్టణంలోని హనుమాన్ నగర్ లో గల శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం పునః ప్రతిష్టలో, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాధరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ధ్వజస్తంభ ప్రతిష్ట, ఆలయ పునః ప్రతిష్ట ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని, ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండి, ఆరోగ్యం,అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయం అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.బుధవారం స్థానిక బస్ డిపో రోడ్ లోని జిల్లా గ్రంథాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లైబ్రరీ ఆవరణంలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు భవనం, చుట్టూ ప్రహరీగోడ, టాయిలెట్ల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టర్ ప రిశీలించారు. నిర్మిత మ వుతున్న నూతన రెండు అంతస్థుల భవనంతో పాటు విద్యార్థులకు, అభ్యర్థులు, పాఠకులకు కావాల్సిన వసతుల ఏర్పాట్లను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అ నుస ంధాన ంగా ప్రహారీ గోడ, గేట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం గ్రంథా లయంలోని రీడింగ్ రూమ్ లలో తిరుగుతూ కావాల్సిన వసతుల అవసరాలను కలెక్టర్ గుర్తించారు. అక్కడ ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఏమైనా అవసరాలు కావాలా వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, యుద్ధ ప్రాతిపదికన లైబ్రరీ అదనపు భవనం, నిర్మాణ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అన్నారు. అభ్యర్థులు,విద్యార్థులకు అనువైన అధునిక వసతులతో చేపట్టిన నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలని,ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు.గ్రంథాలయంలో వివిధ రకాలైన పుస్తకాలు అన్ని రంగాల్లో రాణించే విధంగా కృషి చేసేందుకు దోహదపడుతాయని అన్నారు. కొత్త రకం ఛాలెంజ్ తో ప్రాక్టికల్ లర్నింగ్ ద్వారా ఆలోచన శక్తి పెంపొందించి పోటీ పరీక్షలకు ఉపయోగపడుతాయని తెలిపారు. లైబ్రరీ లోని పలు వార్తాపత్రికలు, సాహిత్యంతో విజ్ఞానాన్ని పొందవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ, ముఖ్యంగా విద్యార్థులు, యువత గ్రంథాలయాల సేవలను ఉపయోగించుకుని తమ భవిష్యత్తును గమ్యాలను చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు, యువత విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా, అదే సమయాన్ని గ్రంథాలయంలో గడపడం ద్వారా కొత్త కొత్త విషయాలు, విజ్ఞానం పెంచుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సిబ్బంది భాస్కర్ రావు, అఖిల్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజకుమారి తల్లి పిల్లల వైద్యశాలలో అరుదైన శస్త్రచికిత్సలు

(మొదటి పేజీ తరువాయి...)

అత్యంత జాగ్రత్తతో ఆపరేషన్ నిర్వహించి, ఆ గడ్డలను విజయవంతంగా తొలగించారు.ఆశ్చర్యకరంగా, వారం తిరగకముందే మరో పేషెంట్ ఎడ్ల జీవిత లేట్ మహేష్ మహబూబాద్ జిల్లా బయ్యారం గ్రామం చెందిన రోగి ఇవే లక్షణాలతో (తీవ్ర కడుపునొప్పి) ఆసుపత్రికి రాగా,ఆమెకు కూడా పరీక్షలు నిర్వహించి గర్భసంచిలోని గడ్డలను తొలగించారు.తొలగించిన గడ్డలను తదుపరి విశ్లేషణకోసం పాథాలజీ ల్యాబ్ కు పంపిన డాక్టర్ స్వర్ణకుమారి ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణకుమారి మాట్లాడుతూ, మహిళల్లో వచ్చే గర్భసంచి గడ్డల (Uterine Fibroids) పట్ల అవగాహన కల్పించారు:

గడ్డల స్వభావం:ఇవి గర్భసంచి పొరల నుండి తయారవుతాయి.గైనకాలజీ సమస్యల్లో ఇవి దాదాపు 10 శాతం వరకు కనిపిస్తాయి.ఎవరికి వస్తాయి సాధారణంగా 35 ఏళ్లు దాటిన మహిళల్లో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి. కొన్నిసార్లు 30 ఏళ్ల లోపు రోగికి, మెనోపాజ్ (నెలసరి ఆగిపోయిన) దశలో ఉన్న వారికి కూడా వచ్చే అవకాశం ఉంది.కారణాలు: స్త్రీలలో ఉండే హార్మోన్ల (ఈ స్ట్రోజన్ )హెచ్చు తగ్గుల వల్ల ఇవి ఏర్పడతాయి. ఇవి పెద్ద సైజుకు చేరడానికి కొన్ని సంవత్సరాల సమయం పడుతుంది.లక్షణాలు: ప్రారంభంలో ఎలాంటి లక్షణాలు ఉండవు. కానీ గడ్డ సైజు పెరిగేకొద్దీ కడుపునొప్పి, అధిక రక్తస్రావం (లేదా నెలసరి ఆగిపోవడం), పొట్ట ఉబ్బరం,నడుము నొప్పి, తీవ్రమైన నీరసం, మూత్ర విసర్జనలో



ఇబ్బందులు,మలబద్ధకం, కాళ్ల వాపులు వంటి సమస్యలు తలెత్తుతాయి.చికిత్స: ఇవి మూడు రకాలుగా ఉంటాయి. గర్భసంచి మధ్య పొర నుండి వచ్చే గడ్డలు ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది. వయసును బట్టి, సమస్య తీవ్రతను బట్టి చికిత్స అందిస్తాం. చిన్న వయసులోనే వీటిని గుర్తిస్తే మెరుగైన ఫలితాలు ఉంటాయి. ప్రాణాలు కాపాడిన రోగి, బంధువులు మాట్లాడుతూ తమ ప్రాణాలను కాపాడిన డాక్టర్ రాజకుమారిపై బాధితుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. "మాకు పునర్జన్మ ప్రసాదించిన డాక్టర్ కొమ్మిన స్వర్ణకుమారి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆమె సేవలు ప్రజలకు మరిన్ని అందాలని" ఆకాంక్షించారు.మహిళలు కడుపునొప్పి లేదా నెలసరి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించి స్కానింగ్ చేయించుకోవడం ఉత్తమని డాక్టర్ కొమ్మిన స్వర్ణ కుమారి అన్నారు.

## స్వర్గీయ వీరవెల్లి నాగేశ్వరరావు పార్థివ దేహానికి నివాళులర్పించిన కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**పాలేరు ఆర్.సి మార్చి 25 ప్రజాజ్యోతి:** అనారోగ్య కారణంతో బాధపడుతూ గత రాత్రి మృతి చెందిన కూసుమంచి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వీరవెల్లి నాగేశ్వరరావు పార్థివ దేహానికి కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్ నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాగేశ్వరరావు మరణం సమాజానికి తీరని లోటని పేర్కొన్నారు. వారి సేవలు ఎప్పటికీ మరువలేనివని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## 28లోక్ అదాలత్తో కేసుల పరిష్కారం : సీఐ

- గొడవలతో కక్షలు పెరుగుతాయి..
- రాజీ మార్గము రాజా మార్గం



**రఘునాధపాలెం, ప్రజాజ్యోతి:** రాజీ చేసుకునే కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సిఐ ఉస్మాన్ షరీఫ్, సందర్భంగా మాట్లాడుతూ, మార్చి 28తేదీన జాతీయ లోక్ అదాలత్ జరగనున్నది. చిన్న చిన్న కంపౌండబల్ కేసులలో కోర్ట్ చుట్టూ తిరుగుతున్న ప్రజలకి ఇదొక మంచి అవకాశం. రాజీ పడ దగిన కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వాహణ కేసులు, రోడ్డు ప్రమాదాల కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు టౌన్ న్యూసెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులో మరియు ఇతర రాజీ పడ దగిన కేసులలోని నిందితులు , ఫిర్యాదీదారులు సంబంధిత పోలీస్ స్టేషన్ ని లేదా న్యాయస్థానాన్ని నేరుగా సంప్రదించి రాజి పడవచ్చు .చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని , డబ్బులను వృధా చేసుకోవద్దు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. పోలీస్ అధికారులు పోలీస్ స్టేషన్లో రాజీ పడ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పిస్తున్నారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని తెలియజేయడమైనది.

# శ్రీరామ నవమి వేడుకలకు అంకురార్పణ

- పర్ణశాల క్షేత్రంలో భక్తి శ్రద్ధలతో తలంబ్రాల కోసం వడ్ల దంపుడు కార్యక్రమం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
లోక కల్యాణార్థం ఇంద్రానగర్ పర్ణశాల శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి సన్నాహాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారం నాడు పర్ణశాల క్షేత్రంలో కొత్తపల్లి మమత ఆధ్వర్యంలో మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కల్యాణ తలంబ్రాల కోసం వడ్లు దంచే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆధ్యాత్మిక వాతావరణంలో వేడుకశ్రీరామ నామ స్మరణతో పర్ణశాల పరిసరాలు మారుమోగిపోయాయి. పురాతన సంప్రదాయాన్ని గౌరవిస్తూ రోలు, రోకళ్లకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించి మహిళలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.యంత్రాలతో కాకుండా, భక్తిభావంతో చేతులతో దంచిన బియ్యాన్ని (దంపుడు బియ్యం) స్వామి వారి తలంబ్రాలకు వినియోగించడం ఇక్కడి విశిష్టత.సంప్రదాయ పరిరక్షణ: ఆధునిక కాలంలో యంత్రాల వాడకం పెరిగినప్పటికీ, సీతారాముల కల్యాణం వంటి పవిత్ర కార్యానికి సంప్రదాయ పద్ధతిలో వడ్లు దంచి బియ్యాన్ని తయారు చేయడం విశేషం.మహిళల భాగస్వామ్యం: కొత్తపల్లి మమత నేతృత్వంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని,మంగళ హారతులు పాడుతూ, రామ కీర్తనలు ఆలపిస్తూ ఉత్సాహంగా వడ్లు దంచారు.విశిష్టత: ఈ బియ్యంతో తయారు చేసిన తలంబ్రాలను కల్యాణ మహోత్సవంలో వినియోగించడం వల్ల లోకానికి శుభం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈ కార్యక్రమంలో బండారిపల్లి ఉమాదేవి వల్లమనేని వంశ కోఫ్లీ లక్ష్మీ మని బానోత్ కళావతి యోగిత, జే స్వరూప రాణి, రమాదేవి, ఉమాదేవి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ "సీతారాముల సేవలో భాగస్వామ్యం కావడం మా పూర్వజన్మ సుకృతం. ప్రతి ఏటా అత్యంత పవిత్రంగా నిర్వహించే ఈ కల్యాణానికి తలంబ్రాలను సిద్ధం చేయడం ఒక మధురమైన అనుభూతి. భక్తులందరూ ఈ మహత్కార్యంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి" అని కోరారు.

## పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేపట్టాలి

- అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ పథకాలు ఇవ్వాలి
- ఎంపిడివో కు వినతి పత్రం ఇచ్చిన మండల బిఆర్ యస్ నాయకులు



**చింతకాని మర్చి 25ప్రజా జ్యోతి** ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి గ్రామ సభల ద్వారా ఇంద్రమ్మ ఇల్లు పెన్షన్లు సంక్షేమ పథకాలకు ఎంపిక చేసి అందించాలని కోరుతూ ఈరోజు చింతకాని మం డలం ఎంపీడీవో వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ మంకెన రమేష్, బొడ్డు వెంకట రామారావు, వంకాయలపాటి లచ్చయ్య, వంకాయలపాటి సత్యం, పర్చ గాని ఏడుకొండలు, పరిశుద్ధ రావు,చాపలమడుగు వీరబాబు పొనుగోటి రత్నాకర్ నన్నక నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల దౌర్జన్యాలు సహించం

- డీసీసీబీ జప్తులు ఆపకపోతే ప్రత్యక్ష ఆందోళనలు





**నేలకొండపల్లి, మార్చి 25 ప్రజా జ్యోతి:** రైతుల పట్ల ప్రభుత్వం రుణాల రికవరీ విషయంలో దౌర్జన్యాలకు పాల్పడుతుందని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆరోపించారు. డీసీసీబీ అధికారుల రుణాల రికవరీ జప్తులను వెంటనే ఆపాలని కోరుతూ బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పుట్టా సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను డిప్యూటీ తహశీల్దార్ కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..రైతాంగం పట్ల కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గేదెల రుణాల విషయంలో డీసీసీబీ అధికారులు ఇళ్ల 'వద్దకు వచ్చి జప్తులు చేస్తామని. నోటీసులు అందించి భయందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన రుణాల కు సబ్సీడీ ఇవ్వకుండా "ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. సబ్సీడీ ఇచ్చే వరకు జప్తులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. డీసీసీబీ అధికారుల తీరు మారకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటి వరకు ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదన్నారు. గ్రామాలలో దళారులు రైతుల వద్ద కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే కోనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు పి.సత్యనారాయణ, మల్లెబోయిన గోవిందరావు, బాజా రామకృష్ణ, కొండా హర్షవర్ధన్, కృష్ణారావు, కళ్యాణం నాగేశ్వరరావు, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, తొగాటి నాగచారీ, కొదమగుళ్ల స్వామిదాసు, కొండా ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి



**నేలకొండపల్లి,మార్చి 25 ప్రజా జ్యోతి:** అంగన్వాడీ కేంద్రాలను ప్రభుత్వం మరింత బలోపేతం చేయాలని తిరుమలాపురం పంచాయతీ సర్పంచ్ కమదన ప్రవీణ్ సూచించారు. మండలం లోని తిరుమలాపురం లోని అంగన్వాడీ కేంద్రం ను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. చిన్నారుల హాజరు పట్టిక 'ప్రకారం ఉన్నారా లేదా అని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. వారి తోకలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. టీచర్, ఆయా లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...అంగన్వాడీ కేంద్రాల కోసం ప్రభుత్వం నిధులు పెంచాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు కేంద్రం లో అందించే పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులు కేంద్రాలలో ఉన్నంత సేపు 'ఇంటి వద్ద ఉన్న వాతావరణం కల్పించాలన్నారు..మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కేంద్రంలో చిన్నారుల ను చేర్పించేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని సూచించారు. పౌష్టికాహారం కలిగిన ఆహారం ను మాత్రమే అందించాలని సూచించారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడ కేంద్రంకు వచ్చి అందుతున్న పౌష్టికాహారం ను పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్, ఆయా పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్టుల పంపిణీ



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** కోయ చలక గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా టీ షర్టుల పంపిణీ. కాంపాటి వెంకట బాబు , కేతినేని రవి ఆధ్వర్యంలో పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు బుధవారం ఉచితంగా మూడు రకాల టీ షర్టులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కోయచలక సర్పంచ్ బలుస్పాటి శేషయ్య , ఉప సర్పంచ్ హనుమంతరావు , రేగులచలక సర్పంచ్ ఎండపల్లి రమాదేవి , హెచ్ఎం శిరీష , చెరుకూరి పూర్ణచంద్రరావు , ఎండపల్లి వెంకటేష్, కేతినేని జీవన్ ,బలుసు పాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## డిప్యూటీ సీఎం ఫోటోతో నూతన క్యాలెండర్లను పంపిణీ

- కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చింతకాని మర్చి 25ప్రజా జ్యోతి** జగన్నాధపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన: గ్రామ సర్పంచ్ తాళ్లూరి స్వప్న మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి: మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగర్జున. వార్డ్ మెంబర్ లు గమ్మిడి శ్రీను. కాసిమాల శ్రావణ్. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అరువురి వెంకటేశ్వర్లు. తన్నీరు పుల్లయ్య. తాళ్లూరి రమేష్. మండెపూడి కిషన్ రావు. తోటకూరి నరసింహారావు. సింగ్ కిషోర్. ఉపాధ్యక్షుడు ఎర్రమల ప్రసాద్. ముల్లంగి మురళి. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ. మైనార్టీ అధ్యక్షుడు ఎస్కే సైదా. అలవాల వెంకటేశ్వర్లు. చిర్రా నాగేశ్వరరావు.ఎరుకల వెంకటేష్. అలవాల నరసింహారావు. మూగబోతుల సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి... వ్యక్తికి తీవ్ర గాయాలు

- ఖమ్మం తరలింపు



**నేలకొండపల్లి, మార్చి 25 ప్రజా జ్యోతి:** ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలైన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామానికి చెందిన షేక్ ఇమాంసాహెబ్ (40) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో కొబ్బరికాయలు కోసేందుకు చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు చెట్టు పై నుంచి జారి పడ్డాడు. దీంతో సదరు వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. ఘటనా స్థలం లో 108 సిబ్బంది ఈయంటీ వెంకట్, పైలెట్ పాలడుగు రామకృష్ణ ప్రథమ లు ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## కారేపల్లి పిహెచ్ సికి ఎస్బిఐ సీఎస్ఆర్ ఫర్నిచర్ వితరణ




**కారేపల్లి,మార్చి 24, ప్రజా జ్యోతి :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఫాన్ ఇండియా(ఎస్బిఐ) పీహెచ్సీఎస్ హైదరాబాద్ జీవి శాఖ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ ఆర్)కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కారేపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బుధవారం విరాళంగా రూ.2లక్షల విలువైన ఫర్నిచర్ ను అందించింది.మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మి స్థానిక ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ రవీంద్ర నాయక్ తో కలిసి మండల వైద్యాధికారి భూక్య సురేష్ నాయక్ కు ఎలక్ట్రానిక్ వాటర్ ఫిల్టర్, కుర్చీలు ,టేబుల్ ,ఫీల్ చైర్స్ తదితర సామాగ్రిని అందజేశారు.ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ఎస్బిఐ సామాజిక బాధ్యతలో భాగంగా పలు రకాల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజానీకానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం అభినందనీయం అన్నారు.

## గురుకుల పాఠశాలలో ఫలితాలలో బాలవెలుగు ప్రతిభ



**నేలకొండపల్లి, మార్చి 15 ప్రజా జ్యోతి:**తెలంగాణ గురుకుల పాఠశాల పరీక్షలలో స్థానిక బాలవెలుగు కోచింగ్ సెంటర్ ప్రతిభ చూపారు. మొత్తం 14 మంది పరీక్షలకు హజరు కాగా, వారిలో 10 మంది బాలికల, బాలుర పాఠశాలలో సీట్లు సాధించారు. చందు, చరణ్, మహేష్ నాయక్, అఖిల్, విష్ణు, ప్రణీత్. ఇస్లావత్ కార్తీక్, జోత్స్న, వీరేష్ కుమార్,, అభిలాష్రెడ్డి లు సీట్లు సాధించారు. ఈ సందర్భంగా బుధవారం కోచింగ్ సెంటర్లో విద్యార్ధులను ప్రధానోపాధ్యాయుడు పెడవల్లి శ్రీనివాసరావు అభినందించారు.

## బడ్జెట్ లో వాటాకై అసెంబ్లీ బాట

- మార్చి 26 అనగా రేపు జరిగే చలో అసెంబ్లీ ముట్టడి
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు పిలుపు
- నిరుద్యోగ భృతి కై బడ్జెట్ లో నిధులు కేటాయించాలి
- జాబ్ క్యాలెండరు ను అమలు చేయాలి
- ఉద్యోగాల భర్తీకై తక్షణమే నోటిఫికేషన్స్ వేయాలి
- యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి
- రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలి
- క్రీడా రంగం అభివృద్ధికి 1000 కోట్లు కేటాయించాలి

**చింతకాని మర్చి 25ప్రజా జ్యోతి** ఈరోజు స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బొడ్డు మధు మాట్లాడుతూ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాకి ఖమ్మం నుంచి డివైఎఫ్ఐ నాయకులు కార్యకర్తలు మరియు నిరుద్యోగులు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు కూచిపూడి నరేష్, రావులపాటి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు ధనాలకోట రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు పార్టీ అండ

- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న



**కారేపల్లి: మార్చి 25, ప్రజా జ్యోతి:** బాధిత కుటుంబాలకు సిపిఎం పార్టీ అండగా ఉంటుందని మహిళా ఉద్యమంలో సుభద్ర కీలకపాత్ర వహించిందని ఆమె ఆశయాలు నేటి ఉద్యమాలకు మార్గదర్శకంగా ఉంటాయని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు అన్నారు.సింగరేణి మండలంలోని జైత్రం తండా, తవిసిబోడు,పాటి మీద గుంపు,విశ్వనాథపల్లి గ్రామాలలో ఇటీవల మరణించిన వారి కుటుంబాలు, అనారోగ్యానికి గురైన వారిని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు బుధవారం పరామర్శించారు.జైత్రం తండా గ్రామంలో గ్రామంలో పార్టీ సీనియర్ నాయకులు పిప్పల్ల సుభద్ర ఇటీవల మరణించడంతో బుధవారం ఆమె దశదినకర్మలకు హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే.నరేంద్ర అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడుతూ పోడు భూములు, కూలి, మహిళా పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన పిప్పళ్ళ సుభద్ర జీవితం ఎంతో ఆదర్శమని కొనియాడారు. మహిళా ఉద్యమాల్లో మహిళలను కూడగట్టి చైతన్యపరిచి ఉద్యమాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారని స్వయంగా సుభద్ర ఉద్యమాలలో పాల్గొనడమే కాకుండా పార్టీ సీనియర్ నాయకులు పిప్పళ్ళ కృష్ణకు ఉద్యమ సహకారం అందించారని పేర్కొన్నారు. కేంద్ర తవిసి బోడులో ఇటీవల మరణించిన పార్టీ సీనియర్ నాయకులు రేమల బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విశ్వనాథ పల్లి గ్రామం లో పార్టీ సీనియర్ నాయకులు వద్దే అజయ్ బాబు, పాటి మీద గుంపు గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యురాలు సూరబాక ధనమ్మ, పార్టీ సభ్యులు గుగులోతు మోత గుండె ఆపరేషన్ జరగడంతో పరామర్శించారు. ఈ పర్యటనలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు రమణ,కొండబోయిన నాగేశ్వరరావు, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జ రామారావు, పార్టీ సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య,రేమల్ల వీరస్వామి, రేమల్ల బాబు, బానోత్ కిషన్, నునవత్ వెంకన్న, రవి, ధరావత్ విజయ్, పిప్పల కృష్ణ, పిప్పల రణదీవే, సురభాక సరవయ్య తదితరులు పాల్గొన్నారు

## గిరిజన మహిళలపై దాడి చేసిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని ధర్నా

- పెండింగ్ లో ఉన్న పొడు భూములకు పట్టాలు ఇవ్వాలని వినతి ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

**సత్తుపల్లి మార్చి25(ప్రజా జ్యోతి )**పట్టణ పరిధిలోని గుడిపాడు గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వ ప్రోత్బలంతో పోడు భూముల ట్రెంచ్ తీయటాన్ని అడ్డుకున్న గిరిజన మహిళలపై దాడి చేసి గాయపరిచిన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, గత ప్రభుత్వం పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి సర్వే నిర్వహించి పట్టాలు ఇవ్వకుండా గిరిజనులను ఇబ్బంది పెడుతున్నారని, వెంటనే పొడు భూములకు పట్టాలు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించి,మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ,పోడు భూములలో గిరిజనులు సాగు చేసుకుని పంటలు పండిస్తున్న పంటలను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేస్తున్నారని గత ప్రభుత్వంలో కూడా ప్రభుత్వం అండతో ఫారెస్ట్ అధికారులు పంటలు ధ్వంసం చేయటం జరిగిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనులకు న్యాయం జరుగుతుందని భావించారని ,కానీ నేడు గత ప్రభుత్వం లాగానే ఫారెస్ట్ అధికారులను పోడుభూముల మీదికి పంపించి ట్రెంచ్ తియడం కోసం ప్రయత్నాలు జరుపుతున్నారని మంగళవారం జరిగిన ఫారెస్ట్ అధికారుల దాడిలో గిరిజన మహిళలపై ఇష్టం వచ్చినట్లుగా దుర్భషలాడుతూ, ట్రెంచ్ తీయటాన్ని అడ్డుకున్న మహిళలను తిడుతూ దాడి చేయడం జరిగిందని దాడిలో మహిళలను గాయపరచడం జరిగిందని అన్నారు. తక్షణమే గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన ఫారెస్ట్ అధికారులపై చర్య తీసుకోవాలని పెండింగ్లో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గ, శ్రీను,చెల్లమ్మ ఆదినారాయణ, రజిని, తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో జమ్ముల

**చింతకాని మర్చి 25ప్రజా జ్యోతి** మండలం చిన్నమండవ గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో అధ్యక్షువర్గం రాణి ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి హాజరై ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు పావులూరి మల్లికార్జునరావు సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు గ్రామ సర్పంచ్ పర్స రామచంద్రరావు మండల నాయకులు తుపాకలు సైదులు బేబిరాణి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి లక్ష్మీనారాయణ గ్రామ నాయకులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని పరిశీలించిన డాక్టర్ మట్టా



**సత్తుపల్లి మార్చి25(ప్రజా జ్యోతి )**జాతీయ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ కు కుమారుడు జన్మించాడు. బాబు ఆరోగ్యం మంచిగా లేక,కాకర్లపల్లి రోడ్ లోని కిడ్స్ కేర్ హాస్పిటల్ డాక్టర్ మౌలాలి దగ్గర వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర జూనియర్ కాంగ్రెస్ నాయకుడు, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాస్పిటల్ కి వెళ్లి చిన్నారి ఆరోగ్యం పై పరిశీలించారు. వైద్యుడును వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత,దొడ్డా శ్రీను ఉన్నారు.

## విద్యార్ధులకు అల్పాహారం అందించిన జగన్నాథం శ్రీను



**సత్తుపల్లి మార్చి25(ప్రజా జ్యోతి )**పట్టణం లోని ఎన్టీఆర్ కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు రాస్తున్న సుమారు 35మంది విద్యార్ధులకు 9 వ వార్డు కౌన్సిలర్ జగన్నాథం శ్రీనివాసరావు,వారికి అల్పాహారాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులు మంచిగా చదువుకొని, భవిష్యత్తు కోసం బాటలు వేయాలని, నా వంతు సహాయ,సహకారంగా అల్పాహారం అందించానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల,విద్యార్ధులు ఉన్నారు.



# పాలకుల వివక్ష కు వ్యతిరేకంగా...కదంతొక్కిన కలం కార్మికులు

- ఐఅండ్ పీఆర్ కమీషన రేట్ ముట్టడి
- జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్
- విజయవంతంగా
- ఛలో హైదరాబాద్
- వివక్ష విడనాడకపోతే రాష్ట్రవ్యాపిత ఆందోళన
- టిడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపకుడు మామిడి సోమయ్య
- టీ డ బ్ల్యూ జే ఎఫ్ హెచ్-2843 జిల్లా ప్రధానకార్యదర్శి నానబాల రామకృష్ణ
- కోశాధికారి అరవేపల్లి నగేష్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కేంద్రం నుండి చలో హైదరాబాద్ జర్నలిస్టుల పై వివక్షతను విడనాడాలని ఐ అండ్ పి ఆర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా యూనియన్ సభ్యులు జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ(ఐఅండ్ పీఆర్)కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్ )ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకుండా,నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాన బాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతంఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు.పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య, రామకృష్ణ ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ,నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య రామకృష్ణ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో 33 జిల్లాల్లో ఉన్న అధ్యక్ష కార్యదర్శులు జర్నలిస్టులు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. కొందరు మాట్లాడుతూ జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులుఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సభ్యులు, నగర సభ్యులు వేముల కొండ రమేష్ , మామిడాల వీరబాబు వి ఆర్ ఎం వెంకట్ కప్పల మధు గోపాలకృష్ణ ,కిరణ్ పాల్గొన్నారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# డిప్యూటీ సీఎం కృషితో జూన్ నెల నుండి మధిర వ్యవసాయ మార్కెట్ రెగ్యులర్ మార్కెట్ గా కొనసాగిపోతుంది

- ఏఎంసి చైర్మన్ బండారు నరసింహ రావు



**మధిర ప్రజా జ్యోతి** మధిర మార్కెట్ యార్డులో క్రయ విక్రయాలు ప్రతి రోజు జరిగే విధముగా ప్రబుత్వ వుత్తరువులను అనుసరించి చర్యలు గైకొనుటకూ మార్కెట్ కమిటీ పాలక వర్గము మరియు జిల్లా మార్కెటింగ్ అధికారి, ఖమ్మం గారు నిర్ణయించినారు . ఈ యొక్క చర్యలలో భాగముగా ఎవరయినా ఔత్సాహికులు కమిషన్ ఏజెంట్ లైసెన్సు పొందగోరు వారు మార్కెట్ కమిటీ కార్యలయములో కార్యదర్శి గారిని సంప్రదించి వారి యొక్క ధరఖాస్తును ఇవ్వగలరు మరియు సమస్త మిర్చి వర్తకులకు తెలియచేయునది ఏమనగా వ్యవసాయ మార్కెట్ కమిటీ లైసెన్సు లేని వారు తేదీ 30-04-2026 గడువు లోగా మీ యొక్క లైసెన్సు ధరఖాస్తును సమర్పించగలరనీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహ రావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అయిలూరి సత్యనారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి మార్చి25(ప్రజా జ్యోతి )**మండల పరిధి లోని పాకలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లిశెట్టి శ్రీనివాసరావు లక్ష్మీ దంపతుల కుమారుడు జనార్ధన్,ప్రియాంక వారి వివాహ వేడుక ఇటీవల జరుగగా,బుధవారం గంగారం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలియజేసిన వారిలో మలిశెట్టి తేజ, కిస్టం నాగేశ్వరరావు, దుర్గ,సందీప్, సుప్రజ, అలుగోజు చిన్న నరసింహ స్వామి తదితరులు ఉన్నారు.

# యస్.బి.ఐ.టి. “ఆరోహన్ - 2026” గోడపత్రిక ఆవిష్కరణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల వార్షికోత్సవ వేడుక “ఆరోహన్ - 2026” గోడపత్రికను బుధవారం కళాశాల ఆవరణలో ఆవిష్కరించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ప్రతి ఏటా నిర్వహించే ఆనవాయితీని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా ప్రాజెక్ట్ ఎక్స్‌పో, టెక్నికల్ ఈవెంట్స్, సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించబోతున్నట్లు కృష్ణ తెలిపారు.విద్యార్థులలోని ఒత్తిడిని తగ్గిస్తూ వారిలోని శారీరక, మానసిక వికాసానికి, సృజనాత్మకతను పెంపొందిస్తూ వారిలో దాగి ఉన్న నాయకత్వ లక్షణాలను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. విద్యతో పాటు ఆటపాటలు, కళలు, సాహిత్యనైపుణ్యాలను పెంపొందించి ఆత్మ విశ్వాసాన్ని బలపరిచేందుకు ఆరోహన్ – 2026 దోహదపడుతుందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ నెల 3, 4 తారాఖులలో ఆరోహన్ – 2026 నిర్వహించనున్నట్లు ప్రకటించారు. 3వ తారీఖున ప్రాజెక్ట్ ఎక్స్‌పోతో పాటు టెక్నికల్ ఈవెంట్స్‌ను నిర్వహించి 4వ తారీఖున సాంస్కృతిక కార్యక్రమాలతో కళాశాల వార్షికోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈసందర్భంగా ప్రతివిభాగం నుండి వివిధ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి తనయుడు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగర లో గల 44 వ డివిజన్ లో పలు కుటుంబాలను పరామర్శించిన, డా.తుమ్మల యుగంధర్, యార్లగడ్డ హనుమంతరావు. ఖమ్మం జిల్లా 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ కోరిక మేరకు 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ బాల సైదా కుమారుడు, షేక్ మహేబు బాషా {హాఫీస్ సాప్} కీ కిడ్నీ మార్పిడి సర్జరీ అయిన సందర్భంగా ఇంటికి వచ్చి ఆరోగ్య పరిస్థితినీ తెలుసుకొని,త్వరగా కోలుకువాలని, కుటుంబ సభ్యులు అందరు ధైర్యంగా ఉండాలని, అలాగే ప్రముఖ కాంట్రాక్టర్ అన్నం తిరుపతిరావు కుమారుడు అన్నం శివకుమార్ కె.ఎం.సి {29వ డివిజన్ జవాన్} పరమధించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కూడాపరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపర్చిన, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యర్లగడ్డ హనుమంతరావు ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు. ఇంత బిజీ షెడ్యూల్ లో ఉండి కూడా ఇరివూరి కుటుంబాలాను పరామర్శించి వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం నింపిన తుమ్మల యుగంధర్ కీ ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుడిపూడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా శ్రీమంతం వేడుకలు

- ముఖ్యఅతిథిగా విచ్చేసిన కౌన్సిలర్ అప్పారావు



**మధిర ప్రజా జ్యోతి** బంజారా కాలనీ 19 వ వార్డు పరిధిలో బుధవారం 12 సెంటర్ లో అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి బంజారా కాలనీ 19వ వార్డు కౌన్సిలర్ యన్నం శెట్టి వెంకట అప్పారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు గర్భిణీ మహిళలకు శ్రీమంత కార్యక్రమం చేయడం జరిగింది . అదేవిధంగా ఏ ఎల్ ఎం ఎస్ సి సెంటర్ కమిటీ మీటింగ్లో అప్పారావు గారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలు యొక్క అంగనవాడి కేంద్రాన్ని ఉపయోగించుకొని చిన్నపిల్లలకు సంబంధించిన గుడ్లు మరియు పాలు అంగన్వాడి కేంద్రం అందించిన ప్రతి ఒక్క సహకారాన్ని సద్వినియోగం చేసుకొని తల్లి పిల్లలు వినియోగించుకోవాలని కోరడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో కౌన్సిలర్ అప్పారావు ని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అమృత మరియు బంజారా కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి ఉపాధ్యాయులు కోటేశ్వరావు అంగనవాడి ఆయా జ్యోతి ఐకేపీ కృష్ణకుమారి ఆశా వర్కర్ నిర్మల మరియు మహిళలు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొనడం జరిగింది.